# నూతన కోర్సులతోనే 'ఐటీ' అభివృ

• కొయినింగ్ సీఈవో రోహిత్ అగర్వాల్



సాక్షి,బెంగళూరు : ఐటీ రంగంలో ఎప్పటికప్పుడు కొత్త కోర్సులు, లాంగ్వేజ్‌లను నేర్చుకోవడం వల్లే ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి వీలవుతుందని ఐటీ నిపుణుడు, కొయినింగ్ సీఈవో రోహిత్ అగర్వాల్ తెలిపారు. బెంగళూరులో మంగళవారం జరిగిన 'ఐటీ రంగం-అభివృద్ధిలో మానవ వనరుల పాత్ర' విషయం పై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వివిధ రంగాలకు ఐటీ సేవలను అందించడానికి వీలుగా ఐటీ కంపెనీలు నూతన ప్రాజెక్టులను చేపట్టడం సహజమన్నారు. అయితే అందుకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరుల లభ్యత చాలా తక్కువగా ఉందని తెలిపారు. మరోవైపు ఒకటి రెండు ప్రాజెక్టులు పూర్తి చేసిన అనంతరం ఉద్యోగులను ఐటీ కంపెనీలు విధుల నుంచి తొలగిస్తున్నాయని తెలిపారు. ఇందుకు అవసరమైన నూతన కోర్సులను నేర్చుకోకపోవడమే ప్రధాన కారణమని తమ పరిశీలనలతో తేలిందన్నారు. విధుల్లో ఉన్న ఐటీ ఉద్యోగులతోపాటు నిరుద్యోగుల కోసం కూడా అందుబాటులోకి వచ్చిన ఐటీ ట్రైనింగ్ వయా లైవ్ విర్చువల్ క్లాస్ రూమ్ (ఎల్‌వీసీ) వచ్చిన పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఎప్పటికప్పుడు కొత్త కోర్సులను నేర్చుకోవడం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం 'హిలియోస్' అన్న ల్యాంగ్వేజ్ నేర్చుకున్నవారికి ఉత్తమ అవకాశాలు లభిస్తున్నాయని రోహిత్ అగర్వాల్ తెలిపారు.